చెరువులను కప్పేసిన గుర్రపుడెక్క

- నీటి సరఫరాకు ఆటంకం
- చేపల ఎదుగుదలకు అవరోధం
- ఇబ్బందులు పడుతున్న రైతులు, మత్స్యకారులు



భట్టుగూడెం చెరువులో నీరు కనిపించకుండా పెరిగిన గుర్రపుడెక్క

బీబీనగర్ : మూసీ పరీవాహకంలోని చెరువులు, కుంటలు, సాగునీటి కాల్వలను గుర్రపుడెక్క కప్పేసింది. దీంతో సాగు నీరు సాఫీగా ముందుకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. అంతేకాకుండా చేపల ఎదుగుదలకు అవరోధంగా మారింది. ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.

నీరు కనిపించకుండా..

మూసీ పరివాహక ప్రాంతమైన బీబీనగర్ మండలంలోని వెంకిర్యాల, రాఘవాపురం, భట్టుగూడెం గ్రామాల పరిధిలోని చెరువులు ఏడాది పొడవునా నిండుకుండల్లా ఉంటాయి. ఈ చెరువుల గుండా ఆయకట్టు పొలాలకు సాగునీరు వెళ్తుంది. చెరువుల్లో గుర్రపుడెక్క విపరీతంగా పెరగడంతో చివరి భూములకు సరిగా నీరందడం లేదు. అలాగే చెరువుల్లోకి వెళ్లిన గేదెలు గుర్రపుడెక్క ఆకు చుట్టుకొని ఊపిరి ఆడక మృత్యువాత పడుతున్నాయి.

చేపలు పట్టలేని విధంగా

చెరువుల నిండా గుర్రపు డెక్క ఆకు విస్తరించడంతో చేపలు పట్టే పరిస్థితి లేకుండాపోయిందని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూలీలను పెట్టి వేల రూపాయలు ఖర్చు చేసి ఆకును తొలగించినా కొద్ది రోజులకే యథాస్థితి ఏర్పడుతుందన్నారు. గుర్రపుడెక్క కారణంగా చేపలు మృత్యువాత పడుతుండడంతో నష్టపోతున్నామని అంటున్నారు.

సాగునీటి కాల్వల్లోనూ..

బీబీనగర్ మండలంలో మక్తా అనంతారం నుంచి మొదలైన బునాదిగాని కాల్వ గుర్రపుడెక్కతో నిండిపోయింది. దీంతో నీటి ప్రవాహానికి ఆటకం ఏర్పడి పొలాలు ఎండిపోతున్నాయని రైతులు అంటున్నారు. జేసీబీల సహాయంలో ఎన్నిసార్లు తొలగించినా తిరిగి మళ్లీ వస్తుండడంతో ఆకును తొలగిచడం రైతులకు పరిపాటిగా మారింది.

ఇబ్బందులు పడుతున్నాం



మా గ్రామంలోని చెరువు కనిపించకుండా గుర్రపుడెక్క పెరిగింది. గుర్రపుడెక్క తొలగిస్తే తప్ప చేపలు పట్టలేకపోతున్నాం. ఈ క్రమంలో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాం. ఆకు చెరువంతా అల్లుకోవడంతో చేపలు పైకి ఎగిరే పరిస్థితి లేక మృతి చెందుతున్నాయి.

– పాండు, మత్స్యకారుడు, రాఘవాపురం

గుర్రపుడెక్కను తొలగిస్తాం



గుర్రపుడెక్క పెద సమస్యగా మారింది. బునాదిగాని కాల్వ ద్వారా కుంటలు, చెరువుల్లోకి మూసీ నీరు చేరుతుంది. ఈ క్రమంలో నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడుతోంది. కాల్వల్లో ఆకును తొలగించడం తరుచుగా చేపడుతున్నాం. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి కూడా సొంత నిధులు వెచ్చించి జేసీబీలతో ఆకును తొలగించారు. గుర్రపుడెక్కను తొలగించేందుకు కృషి చేస్తాం.

– బొక్క జైపాల్‌రెడ్డి, రైతు సమితి మండల కోఆర్డినేటర్, బీబీనగర్

బొడ్రాయి ప్రతిష్ఠాపనకు భూమి పూజ



భూమి పూజలో పాల్గొన్న గ్రామస్తులు

రామన్నపేట : మండలంలోని బోగారం గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠాపను శుక్రవారం సర్పంచ్ అంతటి పద్మారమేష్ ఆధ్వర్యంలో భూమిపూజ నిర్వహించారు. బ్రహ్మశ్రీ బేతోజు సత్యనారాయణశాస్త్రి ఆధ్వర్యంలో గణపతి, నవగ్రహ, శంకుస్థాపన పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ మాజీ చైర్మన్ జెల్ల మార్కెండేయులు, ఎంపీటీసీ గోగు పద్మాసత్తయ్య, ఉపసర్పంచ్ జెల్ల శ్రీనివాస్, మాజీ వైస్‌ఎంపీపీ బద్దుల ఉమారమేష్, మాజీ ఎంపీటీసీ మేడి రామలింగం, వార్డు సభ్యులు బోగ నర్సింహ, గోగు వెంకటరమణ, గుంజ గణేష్, కూనూరు రాజు, లక్ష్మీనారాయణ, గుర్రం వెంకటరమణ, మేడి వినోదాయాదయ్య, గంపల రవీందర్ రెడ్డి, శ్రీపతిరెడ్డి, నారసింహ, కందగట్ల శ్రీనివాస్, మేడి శ్రీను, అంజయ్య, మల్లేశం, నర్సింహారెడ్డి, ధనుంజయ్, ఐలయ్య, కందగట్ల శ్రీనివాస్, మద్దెపురి సత్యనారాయణ, పద్మయ్య పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో శతఘటాభిషేకం



జలబిందెలతో మహిళలు

భూదాన్‌పోచంపల్లి : మున్సిపల్ పరిధిలోని శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ బసవలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం శతఘటాభిషేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళలు ఏటిలో జలాలను తీసుకుని ప్రదర్శనగా వచ్చి శివలింగానికి జలాభిషేకం చేశారు. అనంతరం భక్తులకు మహాన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పుల్లయ్య, బాలకృష్ణ, రాములు, వెంకట్‌రెడ్డి, ము త్యంరెడ్డి, సత్తయ్య, లింగం, మల్లయ్య, లక్ష్మణ్, ప్రభాకర్ పాల్గొన్నారు.

ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

భువనగిరి : ఆరోగ్య సమస్యలపై అప్రమత్తంగా ఉంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సార్ప్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు డాక్టర్ ప్రమీల అన్నారు. శుక్రవారం మండలంలోని పగిడిపల్లి గ్రామంలో సార్ప్ స్వచ్ఛంద సంస్థ, యోషో సంస్థ బెంగుళూరు వారి ఆర్థిక సహకారంతో 45 నుంచి 55 సంవత్సరాల వయస్సులో మహిళల్లో ఏర్పడే మోనోపాజ్ దశలో వచ్చే శారీరక, మానిసిక సమస్యల పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో శోభారెడ్డి, రమాదేవి, పరమేశ్వరీ, స్వరూప ఉన్నారు.

ఉచిత వైద్యశిబిరం

చౌటుప్పల్ : మండలంలోని అంకి రెడ్డి గూడెం గ్రామంలోని జెడ్పీ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో శుక్రవారం దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, సర్పంచ్ ముద్దం సుమిత్రసత్తయ్య వైద్యుడు శశిధర్ పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణకు కృషిచేయాలి



రామన్నపేట : స్నేహిత కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతున్న నాగిరెడ్డి

భువనగిరి : ప్రతిఒక్కరూ బాలల హక్కుల పరిరక్షణకు కృషిచేయాలని సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ బండారు జయశ్రీ అన్నారు. శుక్రవారం పట్టణంలోని గంజ్‌ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన రెండో విడత స్నేహిత కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బాలలు తమ హక్కులు తెలుసుకోవడానికి స్నేహిత కార్యక్రమం ఎంతో గానో దోహదం పడుతుందన్నారు. బాలలు ప్రమాదంలో ఉన్నప్పుడు 1098 లేదా 100 నంబర్‌కు డయల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ భవానీ, ఏఈఓ మౌన్యారెడ్డి, ప్రధానోపాధ్యాయులు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

బస్వాపురంలో..

మండలంలోని బస్వాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం బాలల హక్కుల పరిరక్షణపై అవగాహన కల్పించారు. అనంతరం బొల్లేపల్లి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవం పొందిన నందనం గ్రామానికి చెందిన మహిళలకు కేసీఆర్ కిట్లను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి, జెడ్పీటీసీ బీరు మల్లయ్య, వైద్యాధికారి డాక్టర్ యామిని పాల్గొన్నారు.

బాలల హక్కులను పరిరక్షించాలి

రామన్నపేట : బాలల హక్కులను పరిరక్షించాలని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అదనపు పీడీ బి.నాగిరెడ్డి అన్నారు. శుక్రవారం కొమ్మాయిగూడెం ప్రాథమిక పాఠశాలలో జరిగిన స్నేహిత రెండో విడత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మంచి స్పర్శ – చెడు స్పర్శతో పాటు పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జెల్లెల లక్ష్మమ్మ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కె.స్వాతి, ఎస్ఎంసీచైర్మెన్ కాటం రాజు, రిసోర్స్‌పర్సన్ నవనీత, పుష్ప, ఏఈఓ శృతి, ప్రధానోపాధ్యాయుడు జి.ఆనంద్, ఉపాధ్యాయులు జి.వెంకటేశ్వర్లు, రాధిక, బోయపల్లి సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

వలిగొండ : బాలల హక్కులపై అవగాహన కలిగి ఉండాలని బాలల సంరక్షణ న్యాయాధికారిణి స్రవంతి అన్నారు. శుక్రవారం మండలంలోని దుప్పల్లి ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన స్నేహిత కార్యక్రమంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నాగరాజు, సర్పంచి శోభారాణి, శ్రీను, సత్తయ్య, అనిత పాల్గొన్నారు.

గుండాల: మండలంలోని సీతారాంపురం గ్రామ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్నేహిత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్ వైజర్ షమీమ్ మాట్లాడారు. కార్యక్రమంలో సీడబ్ల్యూసీ మెంబర్ కునగళ్ల మల్లేశం, ఏఓ లావణ్య, ఇన్‌చార్జి హెచ్ఎం రాజ్ కుమార్ పాల్, ఉపాధ్యాయులు నాగార్జున, పంచాయతీ కార్యదర్శి ధనుంజయ్, వాణి, నిర్మల, భాగ్యలక్ష్మి, ఉప్పలమ్మ, సునీత తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల పరిధిలోని లక్ష్మీదేవికాల్వ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్నేహిత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్ కృష్ణ మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ చంద్రమౌళి, ఎంపీఓ ప్రేమలత, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మధుర, సర్పంచ్ నారగోని అంజయ్య, ప్రధానోపాధ్యాయులు రాణి, నర్సయ్య, మమత, నిరీక్షణ రాములమ్మ పంచాయతీ కార్యదర్శి గిరిబాబు పాల్గొన్నారు.

డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యం



చౌటుప్పల్ : కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న ప్రకాశ్‌రెడ్డి



తుర్కపల్లి : సమావేశంలో మాట్లాడుతున్న పడాల శ్రీనివాస్

చౌటుప్పల్ : డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యమని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ప్రకాశ్ రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలో శుక్రవారం బీజేపీ కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాలు మర్చిపోయిన బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని తాగుబోతుల రాష్ట్రంగా మారుస్తుందని ధ్వజమెత్తారు. ధనిక రాష్ట్రాన్ని అప్పులపాలు చేస్తున్నారని ఆరోపించారు. కార్నర్ మీటింగ్‌ల ద్వారా బీఆర్ఎస్ అరాచకాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, వీరారెడ్డి, ఊడుగు వెంకటేశం, తడక సురేఖ, గణేష్, మలిగె శ్రీశైలం, రవి, రామరాజు, భరత్, దేవేందర్, రాజపేట అశోక్, వెంకటేశం, బుడ్డ సురేష్, ఎలమోని ముత్యాలు, బాతరాజు గణేష్ ఉన్నారు.

బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం

మోటకొండూర్: వచ్చే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని బీజేపీ రాష్ట్ర నాయకుడు హరిశంకర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని వర్టూర్ గ్రామంలో ప్రజాగోస – బీజేపీ భరోసా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి పీసరి తిరుమలరెడ్డి, పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, తండ కృష్ణగౌడ్, రవీందర్, బైరపాక స్వామి, నరేష్, బాలరాజుగౌడ్, పల్లె చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

ప్రజలను మోసం చేస్తున్న కేసీఆర్

తుర్కపల్లి : మాయ మాటలతో సీఎం కేసీఆర్ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర నాయకుడు, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పడాల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ప్రజా గోస– బీజేపీ భరోసా కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, సర్పంచ్ పడాల వనిత శ్రీనివాస్ ,శక్తి కేంద్రం ఇన్చార్జ్ ఆకుల రమేష్ ,బూతు అధ్యక్షులు కర్రే రాజ్ కుమార్ గౌడ్, తరుణ్ శ్రీహరి, భాస్కర్, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి రాజు గౌడ్, ఆకుల సైదులు, జక్కుల వెంకటేష్, యాదవ్ ధ్యాన బోయిన సత్యనారాయణ ,పెండెం నరసింహులు, గోనె కృష్ణ, నరేందర్ నాయక్, శత్రు నాయక్ పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

రామన్నపేట : కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యుడు పాశం భాస్కర్ అన్నారు. శుక్రవారం ఇంద్రపాలనగరంలో జరిగిన ప్రజా గోస–బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. శక్తికేంద్రం ఇన్‌చార్జ్ పల్లపు దుర్గయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, కార్యదర్శి గర్దాసు సురేష్, పార్టీ మండల అధ్యక్షుడు తాటిపాముల శివకృష్ణ, అసెంబ్లీ కన్వీనర్ మైల నర్సింహ, నాయకులు అశోక్‌రెడ్డి, శేపూరి రవిందర్, రాజన్నగారి రమేష్, రాచకొండ క్రిష్ణ, నల్ల శ్రీనివాస్, పోతరాజు సుధాకర్, గునుగంటి రాజలింగం, సైదులు, సతీష్, రేపాక యాదయ్య, బుద్ధుడు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రజలకు వివరించాలి

రాజాపేట : కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషిచేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం, వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని జాల గ్రామంలో ప్రజాగోస – బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా శక్తికేంద్ర కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బాల్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు అశోక్ గౌడ్, రమేష్, వెంకటేశ్, సంజీవరెడ్డి, రమేష్, మల్లేశ్, ఉమేష్‌చారి, లక్ష్మణ్‌చారి, కనకయ్య, బాలు, రాజు, గణేష్ ఠాకూర్ పాల్గొన్నారు.

బీజేపీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలి

బొమ్మలరామారం : బీజేపీ గెలుపే ధ్యేయంగా కార్యకర్తలు పనిచేయాలి బీజేపీ రాష్ట్ర నాయకుడు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ప్రజా గోస–బీజేపి భరోసా స్ట్రీట్ కార్నర్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రంగారామాగౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు మాదిరెడ్డి సుభాష్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు జగ్గర్ల ఆనంద్ గౌడ్, తిరుమల కృష్ణాగౌడ్, ఎంపీటీసీ ఫక్కీరు రాజేందర్ రెడ్డి, ఎలబోయిన రవిశంకర్, తూంకుంట గణేష్, బీజేవైఎం మండల ప్రదాన కార్యదర్శి చీర గణేష్,కీసరి సంతోష్ రెడ్డి, కృష్ణ, బైరగోని మహేష్ గౌడ్, ఆరే కుమార్, ముక్కెర్ల గణేష్, బుడిద రాజుగౌడ్,పాండు డాక్టర్, ఉడుత శేఖర్, శ్రీనివాస్ నాయక్, చీరాల విక్రాంత్‌రెడ్డి రవీందర్, మహేష్, రవి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

గుండాల : ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ జిల్లా ఇన్‌చార్జి నందన్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని రామారం గ్రామంలో శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ ఎర్రగొళ్ల నర్సింహ అధ్యక్షతన ప్రజాగోస – బీజేపీ భరోసా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ఇస్తామన్న డబుల్ బెడ్ రూం ఇళ్లు ఏమయ్యాయని ప్రశ్నించారు. కిసాన్ సమ్మాన్ నిధిని రైతుల ఖాతాల్లో జమ చేయడంతో ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మరాటి బీరప్ప, నాయకులు జె.మధన్‌మోహన్ రెడ్డి, బబ్బూరి సుధాకర్, వల్లాల మల్లేశం, పద్మ, భిక్షం, నగేష్, గణేష్, కృష్ణ, సంతోష్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత



మాట్లాడుతున్న ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి: పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యతని ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్ రెడ్డి, ఎంపీడీఓ బాలశంకర్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్‌కార్యాలయంలో స్వచ్ఛభారత్ మిషన్‌పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో నిర్మల్ భారత్ అభియాన్, స్వచ్ఛభారత్ మిషన్‌కింద మొదటి దశలో నిర్మించిన 1,948 వ్యక్తిగత మరుగుదొడ్లకు తిరిగి రెండో పిట్(గుంత) తీసుకోవాలని అన్నారు. అలాగే తడి, పొడిచెత్త నిర్వహణ చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓలు మాజిద్, కిరణ్, ఈసీ మురళి, స్వచ్ఛభారత్‌మిషన్ కన్సల్టెంట్ నాగేంద్రబాబు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నట్టల నివారణ మందుల పంపిణీ

భువనగిరి : మండలంలోని గౌస్‌నగర్ గ్రామంలో శ్రీ గోపాల కృష్ణ గొర్రెల, మేకల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నట్టల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఈర్ల పుష్పమ్మ, ఉప సర్పంచ్ సాయిరెడ్డి పోషిరెడ్డి, పశువైద్యాధికారి నరసింహ యాదవ్, జహంగీర్ యాదవ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మోత్కూర్ : మండలంలోని అనాజిపురం గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని జెడ్పీటీసీ గోరుపల్లి శారదా సంతోష్ రెడ్డి, సర్పంచ్ ఉప్పల లక్ష్మమ్మ ప్రారంభించారు. కార్యక్రమంలో యాదవ సంఘం చైర్మన్ కొల్లు లచ్చయ్య, మండల పశువైద్యాధికారి సంతోష్ కుమార్, పాల్గొన్నారు. నట్టల నివారణ మందుల పంపిణీని శిబి రాన్ని జిల్లా పశువైద్యాధికారి క్రిష్ణ పరిశీలించారు.

ఆర్థికసాయం అందజేత

మోత్కూర్ : మండలంలోని కొండాపురం గ్రామానికి చెందిన నీల యాకును శుక్రవారం 2005–06 ఎస్ఎస్‌సీ బ్యాచ్ విద్యార్థులు పరామర్శించారు. అనంతరం రూ.35 వేల ఆర్థికసాయం అందజేశారు.

గుండాల: మండలంలోని వస్తాకొండూర్ గ్రామానికి చెందిన పిట్టల కిష్టయ్య ఇటీవల మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి శుక్రవారం బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో లింగాల అనిల్, శ్రవణ్, శ్రీశైలం, శ్రీనివాస్, మహేష్, రాజశేఖర్, గణేష్, రాజు, నాగరాజు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత

భువనగిరి : మండలంలోని బొమ్మాయిపల్లిలోని 11 వార్డుకు చెందిన గజ్జి రమేష్‌కు మంజూరైన రూ. 1.50 లక్షల విలువ చేసే ఎల్‌ఓసీని శుక్రవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి హైదరాబాద్‌లోని తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జిట్టా వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని పహడీనగర్‌కు చెందిన ఎండీ రియాజ్‌కు రూ.60 వేలు, బహర్‌పేటకు చెందిన నజ్మబేగంకు రూ. 60 వేలు చొప్పున మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లయిక్ అహ్మద్, నాయకులు అహ్మద్, సయ్యద్ అహ్మద్, నయీం, మురళీ కృష్ణ, అజీమ్‌ఖాన్, రిజ్వాన్, ఫహీం పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ

భువనగిరి : మండలంలోని కేసారం గ్రామానికి చెందిన హెరిటేజ్ పాడి రైతు కాశపక నరేష్ ఇటీవల మృతిచెందారు. రైతు ప్రమాద బీమా కింద మంజూరైన రూ.2లక్షల చెక్కును శుక్రవారం మృతుడి భార్య శిరీషకు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెరిటేజ్ డైరీ తెలంగాణ రీజనల్ హెడ్ నర్సింగ్‌రావు, హెరిటేజ్ ఫుడ్స్ యాక్టివిటీ హెడ్ శ్రీనివాస్, ఎంపీటీసీ పాశం శివానంద్, ఉప సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని మద్ది అంజిరెడ్డి కుమార్తెకు ప్రభుత్వం నుంచి మంజూరైన కల్యాణ లక్ష్మి చెక్కు, పైళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో వధూవరులకు నూతన వస్త్రాలను శుక్రవారం తహసీల్దార్ వీరాబాయి, స్థానిక కౌన్సిలర్ సామల మల్లారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

వలిగొండ: మండలంలోని వర్కట్‌పల్లిలో ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు అధికారులుగా, ఉపాధ్యాయులు గా వ్యవహరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హనీఫ్ అహ్మద్ , సర్పంచ్ శేఖర్, పాఠశాల కమిటీ చైర్మన్ కృష్ణ, ఉపాధ్యాయులు మహేష్, శ్రీనివాస్, స్వప్న, సోమ్లా, సంతోష, కృష్ణ ఉన్నారు.

'కంటివెలుగు' ప్రారంభం

భువనగిరి :కంటివెలుగు శిబిరాలను స ద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ బీరుమల్లయ్య అన్నారు. మండలంలోని కేసారం గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో కంటి వెలుగు వైద్యాధికారి రమాదేవి,పర్యవేక్షకురాలు ప్రఫుల్లాదేవి,సునిత, రమ, హరిదేవి, సాయికృష్ణ పాల్గొన్నారు.

రథంపై పడేసిన మ్యాట్లు, పరుపులు



రథంపై పడేసిన పరుపులు, రెడ్ మ్యాట్లు

యాదగిరిగుట్ట: యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో వీవీఐపీలు, వీఐపీలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల వద్ద నడిచేందుకు, కూర్చునేందుకు వీలుగా రెడ్ మ్యాట్లు, పరుపులు ఏర్పాటు చేశారు. అయితే శుక్రవారం గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ రావడంతో ముందస్తుగా వీటిని తీసి స్వామివారి రథంపై పడేశారు. శ్రీస్వామి అమ్మవార్ల రథోత్సవం రోజు వినియోగించే రథంపై కాళ్లతో తొక్కిన రెడ్ మ్యాట్లు, పరుపులను ఇలా పడేయడంతో తమ మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని పలువురు భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

జర్నలిస్టులను అడ్డుకున్న పోలీసులు

యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకునేందుకు వచ్చిన గవర్నర్ తమిళిసై పర్యటనను కవరేజ్ చేయడానికి కొండపైకి వెళ్లిన జర్నలిస్టులను శుక్రవారం పోలీసులు అడ్డుకున్నారు. గవర్నర్ తమిళి సై అలంకార సేవలో పాల్గొన్న సమయంలో ఫొటోలు, వీడియోలు తీసేందుకు వెళ్లిన జర్నలిస్టులను అడ్డుకుని వాగ్వాదానికి దిగారు. కాగా ఆలయ పరిసరాల్లో జర్నలిస్టులను పోలీసులు అడ్డుకున్న విషయాన్ని, జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గవర్నర్‌కు పలువురు జర్నలిస్టులు వినతిపత్రం అందజేశారు.

రోటరీ క్లబ్ సేవలను విస్తరిస్తాం



రోటరీ డే వేడుకల్లో పాల్గొన్న క్లబ్ సభ్యులు

భువనగిరి : రోటరీ క్ల బ్ సేవలను మరింత విస్తరిస్తామని రోటరీ క్లబ్ అధ్యక్షుడు బండారు శ్రీనివాస్‌రావు అన్నారు. పట్టణంలోని ఎస్వీ హోటల్ కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం 118వ రోటరీ డే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా 12 లక్షల సభ్యులతో 35 వేల క్లబ్‌ల ఆధ్వర్యంలో రోటరీ సేవలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కరిపె నర్సింగ్‌రావు, రోటేరియన్ క్లబ్ పూర్వ అసిస్టెంట్ గవర్నర్ శెట్టి బాలయ్య యాదవ్, ఎలెక్ట్ అసిస్టెంట్ గవర్నర్ నిమ్మయ్య, డాక్టర్ రఘువేంకట సురేష్ కుమార్, ఆగేశ్వర్‌రావు, కిషన్‌జీ, వేణు, చారి ఉన్నారు.

'హౌసింగ్‌బోర్డ్ కాలనీలో ఎమ్మెల్యే పర్యటించాలి'

భువనగిరిటౌన్ : హౌసింగ్‌బోర్డ్ కాలనీలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పర్యటించాలని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్‌కుమార్, 26వ వార్డు కౌన్సిలర్ ఈరపాక నర్సింహ అన్నారు. వార్డులో డ్రైయినేజీ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అండర్ గ్రౌండ్ డ్రైయినేజీ సాధన కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన ప్రదర్శన చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు మాటూరి బాలేశ్వర, జిట్టా యాదిరెడ్డి, సైదులు రెడ్డి, అమానద్, లక్ష్మారెడ్డి, సీనారెడ్డి, పిన్నింటి బాలరాంరెడ్డి, పాల్గొన్నారు.



ప్రదర్శన చేస్తున్న నాయకులు

క్లుప్తంగా

సమస్యల పరిష్కారానికి కృషి

ఆలేరురూరల్ : మున్సిపల్ పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అన్నారు. శుక్రవార మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో పలు అంశాలపై చర్చించి తీర్మాణాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మొరిగాడి మాధవివెంకటేష్, కౌన్సిలర్లు బేతిరాములు, సునీత రాయపురం నర్సింహులు, కందుల శ్రీకాంత్, సమంత, నాగలక్ష్మి, సమంతకమణీ, సునీతశ్రీని వాస్‌రెడ్డి, రియాజ్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి



అల్పాహారం అందజేస్తున్న ప్రధానోపాధ్యాయుడు అంజయ్య

మోత్కూరు : విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలని ప్రధానోపాధ్యాయుడు అంజయ్య అన్నారు. పదో తరగతి విద్యార్థులకు సాయంత్రం పూట నిర్వహించే ప్రత్యేక తరగతుల్లో ఉండే విద్యార్థులకు ఏర్పాటు చేసిన అల్పాహారాన్ని శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాంప్రసాద్, రాంరెడ్డి, మంజుల, ప్రవీణ్ కుమార్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కల్యాణ మహోత్సవం

వలిగొండ : మండలంలోని ముద్దాపురంలో గల శ్రీ ధర్మపురి లక్ష్మీనర్సింహ స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీ స్వామివారి కల్యాణాన్ని కనులపండువగా నిర్వహించారు. వేదపండితులు డింగిరి శేషాచార్యులు, ఫణి శర్మ ఆధ్వర్యంలో స్వామివారి తిరుకళ్యాణం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కోడితాల నరేందర్ గుప్తా, సర్పంచ్ ఉప్పల్ రెడ్డి, ఎంపీటీసీ సామ రాం రెడ్డి, తుమ్మల వెంకట్ రెడ్డి, ఎమ్మె లింగ స్వామి, గంగి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ధర్మారెడ్డి పాల్గొన్నారు.

పాఠశాల పరిశీలన

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని సైదాపురం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను శుక్రవారం ఎంపీఓ చంద్రశేఖర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మన ఊరు –మన బడి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి తదితరులు ఉన్నారు.
మాట్లాడుతున్న చైర్మన్ కవిత

మార్కెట్ అభివృద్ధే ధ్యేయం

వలిగొండ : వ్యవసాయ మార్కెట్ అభివృద్ధే ధ్యేయమని మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కునపురి కవిత అన్నారు. శుక్రవారం స్థానిక మార్కెట్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ వలిగొండ , రామన్నపేట మార్కెట్ కార్యాలయ ఆవరణలో రూ.కోటి 16 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, వాటర్ ప్లాంట్, సమావేశం హాలు నిర్మాణ పనులు చేపట్టామన్నారు. రూ.89 లక్షల వ్యయంతో నిర్మించనున్న అభివృద్ధి పనులకు ప్రభుత్వ అనుమతికి ప్రతిపాదనలు పంపించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ సత్యనారాయణ, కార్యదర్శి వాహిద్, సూపర్‌వైజర్ రమేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యూనిటీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు

భువనగిరి : మండలంలోని రాయగిరి గ్రామ పరిధిలో ఉన్న యూనిటీ పీజీ కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, డైరెక్టర్ గోవర్ధన్‌రెడ్డి, ప్రిన్సిపల్ ఎంఎస్ సరిత పాల్గొన్నారు.

తిర్మాలాపూర్‌లో ఇంటింటికి సీపీఎం

తుర్కపల్లి: మండలంలోని తిర్మాలపూర్ గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటికి సీపీఎం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు గడ్డం వెంకటేశం, మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన పేదలకు పెన్షన్లు ఇవ్వడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కార్యక్రమంలో నర్సింహ, నాగరాజు, రాజు పాల్గొన్నారు.

కుక్కల బెడద అరికట్టాలని వినతి

చౌటుప్పల్ : కుక్కల బెడదను అరికట్టాలని కోరుతూ బీఆర్ఎస్‌కు చెందిన మున్సిపల్ కౌన్సిలర్లు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. మున్సిపాలిటీ పరిధిలో కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో కౌన్సిలర్లు ఎండీ.బాబాషరీఫ్, బండమీది మల్లేశం, బొడిగె అరుణబాలకృష్ణ, ఆలె నాగరాజు, సుల్తాన్ రాజు ఉన్నారు.

నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి

వలిగొండ : నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాల్ రాజు డిమాండ్ చేశారు. శుక్రవారం వెల్వర్తిలోని సబ్ స్టేషన్ ఎదుట రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. కార్యక్రమంలో సిర్పంగి స్వామి, ముత్యాలు, గోపాల్, సత్తిరెడ్డి, ముత్యాలు పాల్గొన్నారు.